
# నడిచే పర్వతం





ఒక ఒంటె ఉండేది. అన్నింటికన్నా ఎత్తుగా
ఉండేది. రెండు వంకరలు తిరిగి ఉండేది.

IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 2 6/16/23 16:47

ఎత్తుగా ఉండడం వల్ల గర్వపడేది.
వేరే ప్రత్యేకమైన స్థలంలో ఉండేది.



IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 3 6/16/23 16:47

ఒకరోజు వేగంగా గాలి దుమారం వచ్చింది.

ఆ వేగానికి ఎంతో దుమ్ము లేసింది.



IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 4 6/16/23 16:47

ఒంటె నిద్రపోతుంది.

దానికి నలువైపుల మట్టి చేరింది.  కానీ
గూనిలాగా ఉన్న వంకరలు బయటకు
కనిపిస్తున్నాయి.



IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 5 6/16/23 16:47

అదే సమయానికి రెండు తాబేళ్ళు అక్కడికి వచ్చాయి.  ఆ ఎత్తుగా ఉన్న వంకరలను చూసి అవి పర్వతమనుకుని అక్కడే కూర్చున్నాయి.



అవి ఎక్కవచ్చు, దిగవచ్చు అనుకొన్నాయి.

వాటికి ఆనందం కలిగింది.




IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 7 6/16/23 16:47

అప్పుడే ఒంటెకు మేల్కొచ్చింది. అది కదిలింది, ఊగుతూ లేచింది.



తాబేళ్ళు వెంటనే పై నుండి దూకాయి. పర్వతం నడుస్తుంది, పరుగెత్తండి అని అరవడం మొదలు పెట్టాయి.



IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 8 6/16/23 16:47

ఒంటె ఆలోచించడం మొదలు
పెట్టింది, పర్వతం అంటే ఏమిటి?



ఒక రోజు బాగా వేడిగా ఉంది. ఒంటె నీళ్ళలోకి వెళ్ళి కూర్చుంది. అయినప్పటికీ ఎత్తుగా వంకరగా ఉన్న శరీరం బయటికి కనిపిస్తూనే ఉంది.




IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 10 6/16/23 16:47



రెండు కప్పలు వచ్చాయి. అవి
ఆ ఎత్తైన వంకర ప్రదేశాన్ని
పర్వతం అనుకుని దానిపై
కూర్చున్నాయి.

IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 11 6/16/23 16:47

సాయంత్రం అవడంతో ఒంటె లేచింది. కప్పలు వెంటనే క్రిందికి దూకాయి. పర్వతం నడుస్తుంది, పరుగెత్తండి అంటూ అరుస్తూ పరుగెత్తాయి.



ఒంటె ఆలోచించడం
మొదలు పెట్టింది. అందరు
నన్ను పర్వతం అని
ఎందుకు అంటున్నారు?




IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 13 6/16/23 16:47



అది పర్వతాన్ని వెతకడానికి బయలుదేరింది.




అడవి దాటింది.



IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 14 6/16/23 16:47






నది దాటింది.




మైదానం దాటింది.

నడుస్తూ నడుస్తూ రాత్రి అయింది. అది అలిసిపోయి పడుకుంది. రాత్రి మంచు కురిసింది.



తెల్లవారగానే నాలుగు దిక్కులా మంచుతో నిండిపోయింది.

కానీ, ఆ ఎత్తైన వంకర శరీరం బయటికి కనిపిస్తూ ఉంది.






రెండు ఎలుకలు అక్కడికి చేరుకున్నాయి. అవి ఆ వంకర శరీరాన్ని పర్వతం అనుకుని కూర్చున్నాయి. ఎక్కడం దిగడం మొదలు పెట్టాయి.

IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 18 6/16/23 16:47

ఒంటె మేల్కొంది. అది లేచింది. ఎలుకలు వెంటనే
క్రిందికి దూకాయి. పర్వతం నడుస్తుంది,
పరుగెత్తండి అని అరుస్తూ పరుగెత్తాయి.

అప్పుడు ఒంటెకు ఎదురుగా ఉన్న
పర్వతంపై దృష్టి పడింది.





పర్వతాన్ని చూడగానే 'అరే బాప్ రే' ఇంత పెద్ద ఒంటెనా!' అని ఒంటె అన్నది.

IN-LLP-16-0075_Text_TheWalkingMountain.indd 20 6/16/23 16:47